# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 16 అక్టోబర్ 2024,
పేజీలు 05


### అర్హత గల వారు

# ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,15అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎం.ఎల్.సి. ఎన్నికల కొరకు అర్హత గల వారు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి కార్యచరణ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అర్హత గల వారు పట్టభద్రుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-18, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-19 ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని, ఈ నెల 16వ తేదీన మొదటి రిపబ్లికేషన్, 25వ తేదీన 2వ రిపబ్లికేషన్ చేయడం జరుగుతుందని, నవంబర్ 6వ తేదీన నమోదు చేసుకునేందుకు ఆఖరి తేదీగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. నవంబర్ 20వ తేదీన నమోదు అయిన దరఖాస్తులను పరిశీలించి ముసాయిదా



జాబితా సిద్ధం చేసి 23వ తేదీన ప్రచురించడం జరుగుతుందని, 23 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, డిసెంబర్ 25వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించి సంబంధిత పత్రాలను పరిశీలించి 30వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మొదటి రిపబ్లికేషన్ ఈ నెల 16న జరుగనున్న నేపథ్యంలో జిల్లాలోని ఎంపిక చేసిన ప్రాంతాలు, రాజస్వ మండల అధికారులు, మండల తహశిల్దార్ల కార్యాలయాలలో రిపబ్లికేషన్ సంబంధిత నోటీసులు ప్రదర్శించాలని తెలిపారు. మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాలకు జరుగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. వివరాల కొరకు, దరఖాస్తు చేసుకునేందుకు ఆన్లైన్లో / తహశిల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఉపాధ్యాయ కొలువులు సాధించిన వారిని సన్మానించిన ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్

*భైంసా టౌన్,అక్టోబర్ 15,సూర్య మేజర్ న్యూస్*



*ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయ కొలువులు సాధించిన వారికి ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. సన్మానించిన వారిలో దగిడే రమా, ప్రకాష్,గంగాధర్,వెంకటేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా కొత్తూరు శంకర్,కపిల్ దగ్డే,గోవర్ధన్ కాండీకే,జంగ్మె సాహెబ్ రావు,పక్రె విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.*

### గీత కార్మికులు రక్షణ కిట్లను

# సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి**
**15 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

గీత కార్మికుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా ఆబ్కారీ శాఖ పర్యవేక్షకులు జ్యోతి కిరణ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం, రక్షణ కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో గీత కార్మికులకు ప్రమాదాలు జరగకుండా వారికి శిక్షణను ఇచ్చి కాటమయ్య రక్షణ కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో 38 మంది గీత కార్మికులకు అందించడం జరిగిందని, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 31 మందికి ఈ కిట్లను అందించడం జరుగుతుందని, గీతా కార్మికులు ఈ రక్షణ కిట్లను ధరించి చెట్లు ఎక్కాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు.

మిగితా...3లో



### సమాజసేవకుడికి

# దక్కిన అరుదైన గౌరవం

**కుబీర్,అక్టోబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ స్థాయిలో పాట పాడుతూ,నాట్యాన్ని ప్రదర్శిస్తున్న కుబీర్ గ్రామానికి చెందిన సిలార్ లతిక - మహేశ్వరుల కూతురైన సిలార్ నిత్య సాయి అతి చిన్న వయసులో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో జరిగిన ప్రపంచ స్థాయి పోటీలలో భాగంగా ఏకంగా 15 నిమిషాలలో భారత,అమెరికా,కొరియా దేశాల సంస్కృతి సాంప్రదాయాల గురించి అనర్గళంగా పాట పాడుతూ నృత్యాన్ని ప్రదర్శించిన సందర్భంగా చిన్నారి ప్రతిభను మెచ్చుకొని రాజస్థాన్ రాజ వంశీయుల చేతుల మీదుగా గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ 1) ఎగ్జిక్యూసీవ్ వరల్డ్ రికార్డ్ 2) ఇంటర్నేషనల్ అవార్డు 3) కింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అందుకున్న కుమారి నిత్య సాయి ఈ మూడు ప్రపంచ స్థాయి అవార్డులను అందుకోవడమే కాకుండా "లత ఫౌండేషన్ ఢిల్లీ"వారి చేతుల మీదుగా బంగారు పథకాన్ని అందుకున్న నిత్య సాయి విజయదశమి





పండుగను పురస్కరించుకొని చెడు మీద మంచి గెలవాలని ప్రయత్నిస్తున్న బాబాయి,సమాజ సేవకుడు డాక్టర్ సాప పండరికి అంకితమిస్తున్నట్టు తల్లిదండ్రుల సమక్షంలో తెలియచేశారు. ఇట్టి సంతోషకర సమయంలో తనకు అన్ని రకాల సలహా సూచనలను అందిస్తూ ముందుండి సహకరిస్తున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ కు సాప పండరి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా తన అన్న కూతురైన నిత్య సాయి భవిష్యత్తులో గిన్నిస్ బుక్ రికార్డు తోపాటు, మరెన్నో విజయాలను సాధించాలని కోరుకోవడం జరిగింది.

### డీఎస్సీ 2024 ద్వారా జిల్లాలో ఎంపికైన

# 278 మంది కొత్త టీచర్లకు పోస్టింగులు

**నిర్మల్ అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

డీఎస్సీ 2024 ద్వారా జిల్లాలో ఎంపికైన 278 మంది కొత్త టీచర్లకు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగులు కేటాయించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిలింగ్ ప్రక్రియ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ పాల్గొని ఆయా కేటగిరి కొత్త టీచర్లకు ఉత్తర్వులు అందజేశారు.





సూర్య

బుధవారం 16 అక్టోబర్ 2024

## అబ్దుల్ కలాం కన్న కలలను నెరవేర్చాలి

**ఉట్నూర్,15అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అబ్దుల్ కలాం



చిత్రపటానికి నివాళి అర్పించారు. ఎస్సీ,ఎస్టీ యాక్టివ్ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు రమేష్ మాట్లాడుతూ.. దేశాన్ని ఉన్నత శిఖరాలలో తీర్చిదిద్దెల కలాం ఎంతో కృషి చేశారన్నారు. వారు కన్న కలలను నెరవేర్చల ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఉట్నూర్ మండల ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్టీసీ అధికారులు

**ఉట్నూర్,15అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ నుండి మంచిర్యాలకు వెళుతున్న ఆర్టీసీ బస్సులో ఉడుంపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రయాణించే సమయంలో



తన వద్ద ఉన్న 10వేల రూపాయలు, బ్యాంక్ పాస్ బుక్ మర్చిపోయారు. దీంతో బస్ కండక్టర్ సంగీత ఆర్టీసీ అధికారులతో కలిసి వారికి దొరికిన నగదు పాస్ బుక్ లను అందించి మంచి మనసును చాటుకున్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఆర్టీసీ డిపో ఎస్బిఐ శకుంతల ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్‌లో

## కనీస సౌకర్యాలు లేవు

### - టిఎన్టియుసి యూనియన్ నాయకుడు టి మణి రామ్ సింగ్


**బెల్లంపల్లి రూరల్,15అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ సందర్శించిన జేఏసీ నాయకులు వారు మాట్లాడుతూ, బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ పరిస్థితి, ఎక్కడ తీసిన గొంగడి అక్కడే అన్నట్టుగా, పరిస్థితిలో మార్పు లేదు గత రెండు నెలల క్రితం హాస్పటల్ స్థితిగతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, వారు, సానుకూలంగా స్పందించి, హాస్పిటల్ కు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తామని, తెలిపారు. ఇంతవరకు అందులో ఎలాంటి పురోగతి రాకపోవడం రోగులు అవస్థలు పడడం చిన్న సమస్య పైన రిపేర్ చేయడం లాంటి సమస్యలు హాస్పిటల్లో నెలకొన్నాయని వారు తెలిపారు, ఎమ్మెల్యే ఎప్పుడు కలిసినా చేస్తాను చూస్తాను అనడమే తప్ప, వర్క్ జరగడం లేదని వారు తెలిపారు. హాస్పిటల్ సూపర్డెంట్ , కు కలిసి, సమస్యలను వివరించామని వారు సానుకూలంగా స్పందించాలని, మాకు సూపర్డెంట్ పై పూర్తి నమ్మకం ఉందని, అలాగే ప్రజా ప్రతినిధులు దీనిపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కారం చేయాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో, టి ఎన్ టి యు సి, నాయకుడు మని రామ్ సింగ్, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నేటి యువత నడవాలి





**తలమడుగు అక్టోబర్ 15 సూర్య మేజర్ న్యూస్:**

అబ్దుల్ కలాం ఆశయాల సాధనకై ఎలాంటి కష్టాలు పడ్డారో నేటి యువత కూడా అలాంటి కష్టాలు పడుతూ కలలు కంటూ ఆ కలలను సహకారం చేసుకునే దిశగా ప్రయాణించాలని బ్లూ బీమ్ యూత్ అధ్యక్షులు జి. ప్రేమేందర్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో భారతదేశ మిసైల్ మైన్ గా పిలుచుకునే ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పువ్వులు అర్పిస్తూ వారికి ఘనంగా నివాళులు అర్పించి ప్రతి ఒక్కరు కూడా ఏపీజే అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నడవాలని ఆయన చేసిన సేవలను ఎప్పటికీ భారతదేశం మరచిపోదని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల తలమడుగులో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వై. వినోద్ రెడ్డి మరియు ఎం.మురళీధర్ లు పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ గా వై. వినోద్ రెడ్డి సెక్రటరీగా ఎం.మురళీధర్ లను ఇటీవల రాష్ట్ర కమిటీ నియమించడంతో వారిని యూత్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, బ్లూ బీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ సభ్యులు గంగన్న,గంగాధర్, శివమణి వినయ్ జోతిష్ తరుణ్,ఈశ్వర్ సాయి తదితరులు ఉన్నారు.

## సిరికొండ మహాలక్ష్మి ఆలయంలో భక్తులు

**సిరికొండ అక్టోబర్ 15 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయంలో మంగళవారం కోసు పటేల్ గూడ పాలవాగు సోన్ పల్లి వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అక్కడే వంటలు చేసిన మినుములతో చేసిన గారెలు నైవేద్యంగా సమర్పించారు మొక్కలు తీర్చుకోవడానికి పెద్దలు మహిళలు బారులు తీరారు అనంతరం చిన్న పెద్దలు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు



ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజీ, దేవరి కుమరం జంగుబాపు, మహజన్ కోరేంగ వాగు, కరబరి కుమరం కోసెరావ్, కుమరం యాదవ్ రావ్, కుమరం జనార్ధన్, కుమరం శివకుమార్, అనంద్ రావ్, రమేష్, మారుతి, లింబరావ్, చందు, జంగు, లక్ష్మణ్, వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

### అమరజీవి కొమరం భీము 84వ

## వర్ధంతిని విజయవంతం చేయాలి

**బోథ్, అక్టోబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ బోథ్ మండల కమిటి కొమరం భీము 84వ వర్ధంతిని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతు తేది 17-10-2024 రోజున బోథ్ మండల కేంద్రం లోని కుంరం భీమ్ విగ్రహం వద్ద జరుపబోయే అమరజీవి కీర్తి శేషులు కుంరం భీమ్ 84 వ వార్తంతి ని 9తెగల ఆదివాసీ నాయకులు, ఉద్యోగ సంఘ బాద్యులు మండలం లోని ఆదివాసీ పటేల్లు గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావు మండల కమిటీ అధ్యక్షులు కనక అమృత్ రావు కార్యదర్శి మండాడి రాము. పాల్గొన్నారు.




## ఇంధన్ పల్లి రేంజ్ ఆఫీసర్ గా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

**జన్నారం, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**




జన్నారం అటవీ డివిజన్ ఇందనపల్లి రేంజ్ ఆఫీసర్ గా కారం శ్రీనివాస్ సోమవారం సాయంత్రం బాధితులు స్వీకరించారు. మంచిర్యాల్ టాస్క్ ఫోర్స్ రేంజ్ ఆఫీసర్ గా పనిచేసిన శ్రీనివాస్ ను ఉన్నతాధికారులు ఇంధన్ పల్లి రేంజ్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో బాధ్యతలు స్వీకరించారు. నాలుగు సంవత్సరాల పాటు ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ గా కొనసాగిన హఫీజొద్దీన్ తన పోస్టింగ్ లక్షట్టిపేట డిప్యూటీ రేంజ్ ఆఫీస్ కు వెళ్లిపోయారు. ప్రజలతో సంబంధాలు పెట్టుకుని కలప స్మగ్లింగ్ నిరోధానికి ఎంతగానో కృషి చేయడంతో పాటు పై అధికారుల మన్ననలు పొందిన హఫీజొద్దిన్ ఎలాంటి ఆరోపణలు లేకుండా వెళ్లిపోవడం సంతోషకరమని రేంజ్ పరిధిలో గల ప్రజలు చెప్పుకుంటున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించి, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో కలప స్మగ్లింగ్ జరగకుండా చేస్తానని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**జన్నారం, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

తుది శ్వాస వరకు భరతమాత సేవలో ధరించి యువత భవిత కోసం తపించిన మహా తపస్వి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను రాఘవేంద్ర విద్యా సంస్థల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ లక్ష్మణ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## జాతీయ మహిళ రైతుల దినోత్సవం

**బోథ్, అక్టోబర్ 23,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని ధన్నూర్( బి) గ్రామంలో మహిళ రైతులను, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న కలిసి, వారి సమస్యలగుర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు



భూ ఆకాశంలో సగ భాగంగ ఉన్ననుటు వంటి మహిళలకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళలకు డ్వాక్రా మహిళలను గుర్తించారు,తప్ప మిగితా ఎలాంటి సంక్షేమ పతకాలు అందలేనటువంటి పరిస్థితి ఉంది అని అన్నారు .మన వ్యవసాయం రంగంలో పెరుగుతూనే ఉంది. మహిళల పాత్ర నానాటికీ దేశావ్యాప్తంగా దాదాపుగా అన్ని రకాల పంటలకు సంబంధించి, భూమిని సాగుకు ఉపయోగ పడేవిదంగా విత్తనం వేసినప్పటినుండి, పంట చేతికి వచ్చేవరకు పలు రకాలైన పంటలను నూర్పిడి, విత్తనాలను నిల్వచేసుకునే వరకు, ప్రతి పంటను తీసే సమయంలో మహిళలకి చెమట చుక్కలు కారినా అలసట లేని దృశ్యాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 34శాతం వరకు వ్యవసాయం సాగు చేస్తున్నారు. వ్యవసాయం కూలీల్లో 57 శాతం మహిళలు మొత్తం కుటుంబంలో ప్రతి ఇంటికి స్త్రీలలోనే అధికంగా పాత్ర ఉందని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం స్త్రీ కుటుంబ పెద్దగా ఉన్నటు వంటి కుటుంబాల సంఖ్య 26.6% ( ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది ప్రస్తుతం మహిళకి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పతకాలలో మొదటి ప్రాధాన్యత ఇచ్చే విదంగా కృషి చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జగదంబ దేవిని దర్శించుకున్న బోథ్ యోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్



**నేరడిగొండ: అక్టోబర్ 15 సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని భక్తితోనే మనసుకు ప్రశాంతత కలుగుతుందని బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు . మండలంలోని బుగ్గారం గ్రామంలో మంగళవారం రోజున జగదాంబ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు బూతు నియోజకవర్గ ఇన్చార్జి ఆడ గజేందర్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ పూజా కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆడే వసంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రూప్ సింగ్, కిలేటి రాజశేఖర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, కపిల్, హరిచంద్, తదితర నాయకులు ఉన్నారు.

## అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కాసిపేట, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో హవర్లీ బేసిస్ పద్ధతిలో గణితశాస్త్రం, రసాయన శాస్త్రం భోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు ఆసక్తి గలవారు ఈ నెల 17వ తేదీ 4గంటల లోపు ధృవపత్రాల జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత సబ్జెక్టులో ఎం.ఎస్సీ., బి.ఈడి. చేసిన వారు అర్హులని, బొధనా అనుభవం గలవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. వేతనం గరిష్టంగా నెలకు రూ.18200 ఉంటుందని తెలిపారు.

## మూగ జీవాలకు కుంటు వ్యాధి నిరోధక టీకాలు

**నేరడిగొండ అక్టోబర్15 సూర్య మేజర్ న్యూస్**

ముగాజీవాలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా పాడి రైతులు దగ్గరుండి జీవాలకు ఉచిత కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారులు



డా.జీవన్,డా.సునీల్ కుమార్ అన్నారు.మంగళవారం రోజున మండలంలోని రాజురా గ్రామంలో పశు వైద్యాధికారుల ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొని ప్రారంభించారు.గ్రామాల్లో పశువైద్య సిబ్బంది వెళ్లి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఇందులో భాగంగా 400 పశు వులకు కుంటు వ్యాధి టీకాలు వేశారు.ఈ కార్యక్రమం ఈనెల15 నుండి నవంబర్14వ తేదీ వరకుకొనసాగుతుందని,పాడి రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో విఎల్ఓ వెంకన్న ఎల్ఎస్ఏ నరేందర్ గోపాలమిత్రాలు శివప్రసాద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**ముధోల్:15అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్,కరీంనగర్,మెదక్, నిజా మాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హ క్కును అర్హు లైన ప్రతి పట్టభద్రులు న మోదు చేసుకోవాలని ముధోల్ మండ ల పట్టబద్రుల ఎన్నికల ఇంచార్జీ కదం సంతోష్ పటేల్ అన్నారు.మంగళవా రం మండల కేంద్ర మైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠ శాలలో ఉపా ధ్యాయులకు ఎన్నికల ఓటరు జాబితా లో పేర్లు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఓటు హక్కు నమోదు కోసం ఫారం- 18 ద్వారా డిగ్రీ మెమో,ఆధార్ కార్డు, ఫైల్ ఫోటోలను జిరాక్స్ జత చే సి తాసిల్దార్ కార్యాలయంలో అందజే యాలన్నారు. నవంబర్ 06 తేదీ లో పు పట్టభద్రులు దరఖాస్తులు చేసుకో వాలన్నారు. గత ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మం డల అధ్యక్షులు కోరి పోతన్న, పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నా రు.

## ఘన సన్మానం

**ముధోల్:15అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల హైదరాబాద్ పట్టణంలో జరి గిన రాష్ట్ర పీఆర్టీయూ ఎన్నికల్లో అసో సియేట్ అధ్యక్షునిగా కొక్కుల గంగాధ ర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో మంగళవారం మండల కేంద్రమైన ము ధోల్ లోని బాలిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గీత ఆధ్వర్యం లో ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పీ ఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నా రు.పీఆర్టీయూ సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని కొక్కుల గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు కవిత, స్వర్ణలత, నీరజ, అంజుమ్ పర్వీన,షాహెద ఫర్విన, కవిత తదితరులు పాల్గొన్నారు.



### స్లేట్ హై స్కూల్ లో

## ఘనంగా కూచిపూడి దినోత్సవ వేడుకలు

**జన్నారం, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల స్లేట్ హై స్కూల్ లో మంగళవారం కూచిపూడి డ్యాన్స్ డే వేడుకలను ఘనంగా



జరుపుకున్నారు. ఈ వేడుకలకు విశిష్ట అతిథులుగా బొమ్మిడి నరేష్ కుమార్, అలాగే డాన్స్ మాస్టర్ లు హాజరు కావడంతో వారిని సన్మానించారు. ఈ వేడుకల్లో స్లేట్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ షరీన్ ఖాన్, అకాడమీ డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, డాన్స్ మాస్టర్ నర్మదా, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ లో జిల్లాలో మూడో ర్యాంకు సాధించి స్కూల్ అసిస్టెంట్ గా సల్లా సుస్మిత

**జన్నారం, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పూనకల్ కు చెందిన సల్లా శంకర్ గౌడ్ - లావణ్య దంపతుల కుమార్తె సల్ల సుస్మిత డీఎస్సీలో జిల్లాలో మూడో ర్యాంకు సాధించి స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం సంపాదించిన



సందర్భంగా మంగళవారం పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సుస్మితను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్, మండల జిల్లా నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, మూల భాస్కర్ గౌడ్, ఎరుకల రమేష్ గౌడ్, ఒల్లాల నర్సగౌడ్, గర్రెపల్లి శంకర్ గౌడ్, అమరగుండ సతీష్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

### దుర్గామాత ఆలయానికి

## బెంచీలు వితరణ చేసిన భక్తుడు

**భైంసా రూరల్,అక్టోబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

వానల్ పహాడ్ గ్రామానికి చెందిన ఆడెపు సాయినాథ్ ఆర్మీ ఎల్లమ్మగుట్ట ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం తన వంతుగా ఐదు సిమెంటు బేంచీలు గ్రామస్తులకు అందించారు.అనంతరం గ్రామస్తులు ఆడెపు కళ్యాణి-సాయినాథ్ దంపతులకు ఘనంగా సన్మానించారు.అలాగే ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో గ్రామానికి చెందిన సిరిమణి రజనీ కాంత్ యస్జీటీ లో 8వ ర్యాంకు సాధించిన సందర్భంగా గ్రామంలోని ఉద్యోగులు రజనీ కాంత్ కు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు కడారి దశరథ్,సిరిమల్లి గణపతి,అట్టోలి భూమన్న,స్వామి, భోజరాం, అంజయ్య నాయకులు రాంకుమార్, ముత్యం రెడ్డి, జనార్ధన్,మహేష్,సిరిమణి మహేందర్ , లింగారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### గీత కార్మికులు రక్షణ కిట్లను

# సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ గీత వృత్తిని గౌడ కులస్తులు తరాల నుండి కొనసాగిస్తూ జీవనోపాధి పొందుతున్నారని, గీత కార్మికుడి పై కుటుంబం ఆధారపడి ఉంటుందని, ప్రతి గీత కార్మికుడు రక్షణ ఇట్లను ధరించి తన వృత్తిని కొనసాగించాలని తెలిపారు. ప్రమాదాలను నివారించి కుటుంబ సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను అందించి వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక



వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిల్ అహ్మద్, జిల్లా ఇన్చార్జి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ఆసిఫాబాద్ ఆబ్కారీ సి. ఐ. రమేష్, గౌడ సంఘం నాయకులు బాలేష్ గౌడ్, రంగు మహేష్ గౌడ్, గీత కార్మికులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు

## విధుల పట్ల నిబద్ధత కలిగి ఉండాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులు విధుల పట్ల నిబద్ధత పనిచేసి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)



దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన డి. ఎస్. సి.-2024 అభ్యర్థుల కౌన్సిలింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డి.ఎస్.సి. -2024 లో ఎంపికై నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులకు



పోస్టుల కేటాయింపు సంబంధిత కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 340 పోస్టులు ఖాళీ ఉండగా కౌన్సిలింగ్ కార్యక్రమానికి 270 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ఉపాధ్యాయులుగా నియమితులైన వారు విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడం కొరకు విధుల పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఆర్డీఓకు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం వినతి

**నిర్మల్ అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణికి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం వినతిపత్రం అందజేశారు. అధ్యాపకులు యాజమాన్యం ర్యాలీగా వెళ్లి ఆమెకు వినతి అందజేశారు. తమ సాదక బాధకాలను ఆర్డీవోకు వివరించారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు.



## సిపిఐ ఆధ్వర్యంలో గుండెగావ్ గ్రామ ప్రజల ఆందోళన విజయవంతం

### - సిపిఐ, రైతు సంఘం ఉపాధ్యక్షులు కంజరపు భూమయ్య

**నిర్మల్ అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని గుడేగాం గ్రామం ముంపు గురై 10 సంవత్సరాలు గడుస్తున్నా గత ప్రభుత్వం 94 కోట్ల నిధులు విడుదల చేసినప్పటికీ, 61 కోట్లు మాత్రమే మంజూరు చేసిందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంజరపు భూమయ్య అన్నారు. మంగళవారం రోజు నిర్మల్ ప్రెస్ క్లబ్ లో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో 33 కోట్ల ప్రతిపాదనలు పంపిందన్నారు ఇప్పటికి బాధితులకు ఒక రూపాయి కూడా అందజేయలేదని పేర్కొన్నారు గుండెగావ్ ప్రజలకు న్యాయ జరిగే వరకు సిపిఐ పోరాడుతుందని హెచ్చరించారు. పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. ప్రతి వర్షకాలం ముంపు గురవుతూ ప్రజలు అంటువ్యాధులతో పాటు వైరస్ వ్యాప్తి చెంది మృత్యువాత పడుతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా ముంపు గ్రామానికి సంబంధించిన చట్టం ప్రకారం వారికి సదుపాయాలు




కల్పించి ఆ గ్రామ ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గూడేగాం గ్రామ ప్రజలతో సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ ముట్టడి ఆందోళన బుధవారం చేపడుతున్నామని అన్నారు. దిలావర్ పూర్ మండలంలోని గుండంపల్లి దిలావర్పూర్ గ్రామాల మధ్య తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ నిలిపి వేయాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల పక్షాన రైతు సంఘం ఎప్పుడు పోరాడుతూ ఉంటుందని. రేపు జరగబోయే ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సభలో పాల్గొనడం జరుగుతుందన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంతవరకు రైతులకు పూర్తిస్థాయిలో మార్పు చేయకపోవడం పట్ల రైతులు పూర్తిగా నష్టం జరుగుతుందని వెంటనే రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ రైతు సంఘం రైతుల పక్షాన ఉద్యమం చేయాల్సి వస్తాదని హెచ్చరించారు. రైతు భరోసా కింద రైతులకు పదిహేను వేల రూపాయలు ఎకరానికి ఇస్తామన్న హామీ ప్రభుత్వం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి, కార్యదర్శి ఉపాలి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర పాల్, లక్ష్మణ్ వాడేకర్, మల్కన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి బాధ్యతాయుతమైనది

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 15అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

భావి తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.ఎస్.సి. -2024లో



నియామక ఉత్తర్వులు పొందిన అభ్యర్థులకు పోస్టింగ్ కొరకు నిర్వహించిన కౌన్సిలింగ్ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థులను



సన్మార్గంలో నడిపిస్తూ మంచి అలవాట్లు, నడవడిక అందించి వారి భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి బాధ్యతాయుతమైదని అన్నారు. డి.ఎస్.సి. -2024లో నియమితులైన ఉపాధ్యాయులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులతో మమేకమై వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేస్తూ ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 288 పోస్టులు ఖాళీ ఉండగా 248 మంది అర్హత సాధించారని, కౌన్సిలింగ్ కార్యక్రమానికి 230 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం 84వ వర్ధంతి కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### ..జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం వర్ధంతి కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు పేర్కొన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడేన్ ఘాట్ గ్రామంలో గురువారం జరగబోయే కొమరం భీమ్ వర్ధంతి వేడుక కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క రానున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తో, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు జోడే ఘాట్‌లో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఇతర రాష్ట్రాల నుండి ప్రజల అధిక సంఖ్యలో హాజరవుతారు కనుక ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, పార్కింగ్, విఐపి పార్కింగ్ , హెలిప్యాడ్, ఇతర ప్రాంతాల వద్ద బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని జిల్లా పోలీస్ అధికారులకు ఎస్పీ తెలిపారు. బందోబస్తులో అదనపు ఎస్పీలు 01, డిఎస్పీలు 03, సీఐలు 15, ఎస్సైలు 28 మొత్తంగా 460 మంది పోలీస్ అధికారులు సిబ్బంది విధుల్లో పాల్గొనన్నునట్లు ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, కొమురం భీమ్ మనుమడు కొమురం సోనే రావు, అదనపు ఎస్పీ అడ్మిన్ ప్రభాకర రావు, ఆసిఫాబాద్ డిఎస్పీ కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సైలు విజయ్, రామారావులు పాల్గొన్నారు.



# పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,15అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణి, సి.డి.పి.ఓ.లు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలు, పిల్లల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలో 969 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, అద్దె భవనాలలో కొనసాగుతున్న కేంద్రాలను ప్రభుత్వ స్వంత భవనాలకు మార్చేందుకు కార్యచరణ రూపొందించాలని, ప్రభుత్వ భవనాలలో కొనసాగుతున్న కేంద్రాలలో అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, కేంద్రాలలో పోర్టబుల్ మూత్రశాలలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భం దాల్చిన మహిళలు, బాలింతల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గర్భం దాల్చిన మహిళలు అంగన్వాడీలు, ప్రభుత్వ ఆసుపత్రులు,



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తమ వివరాలు నమోదు చేసుకొని సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు పిల్లలలో మానసిక, శారీరక ఎదుగుదలపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఎదుగుదల లోపం ఉన్న వారిని గుర్తించి సమయానికి పౌష్టికాహారం, అవసరమైన మందులను అందిస్తూ సాధారణ స్థితికి తీసుకువచ్చేలా కృషి చేయాలని తెలిపారు. పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లయితే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించాలని, అవసరమైతే పిల్లల వైద్య నిపుణుల వద్ద వైద్య సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు తలసేమియా, సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఆహార సామాగ్రి నిల్వలు, మందులు, హాజరు పట్టిక రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 17వ తేదీన కొమురం భీమ్ 84వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు ఈనెల 17వ తేదీన సెలవు దినం పాటించాలని, ఇందుకు బదులుగా నవంబర్ 9వ తేదీ 2వ శనివారం పని దినముగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఉద్యోగాల కల్పిస్తామని డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న ఏజెన్సీ కొంతమంది దళారుల పై చర్యలు తీసుకోవాలి

### - ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరు చిరంజీవి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

కుమురం భీం అసిఫాబాద్ జిల్లాలో గత కొంతకాలంగా డిఎం & ఎచ్ ఓ మెడికల్ కాలేజ్ నుండి విడుదల అయిన నోటిఫికేషన్ ద్వారా స్థానిక నిరుద్యోగులు ఎన్నో ఆశలతో దరఖాస్తు చేసుకున్నారు.



ఇట్టి నోటిఫికేషన్ ను దృష్టిలో పెట్టుకొని స్థానిక నాయకులు, నాయకురాలు నిరుద్యోగుల ఆశలను దృష్టిలో పెట్టుకొని దనర్జనే ధ్యేయంగా వారికి పక్కాగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి డబ్బుల వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయని వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి ఆరోపణల నేపధ్యంలో సమగ్ర విచారణ జరిపించాలని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలైన కౌటాల, బెజ్జూర్ లాంటి మండలాల అమాయక నిరుద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా స్థానికేతరులకు ఇక్కడ అవకా& ఔట్సోర్సింగ్ ఏజెన్సీ నోటిఫికేషన్ ద్వారా జరిగిన నియమాకాలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేద నిరుద్యోగులకు న్యాయం చేయాలని, మరోసారి ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రసూతి మరణాలు తీసుకుంటున్న చర్యల పైన సమీక్ష సమావేశం

**మంచిర్యాల,15అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మంచిర్యాల కార్యాలయంలో ప్రసూతి మరణాలు తీసుకుంటున్న చర్యల పైన మంగళవారం సమీక్ష సమావేశం జరిగినది. ఈ సంవత్సరం జరిగిన మాతృ మరణాలపైన ఆడిట్ చేయడమైనది. బెల్లంపల్లి ,వేమనపల్లి ,నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన మాతృ మరణాలపైన సమీక్ష చేసి తగు సూచనలు జారీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృపాబాయి ప్రోగ్రాం అధికారిణి పలు సూచనలు వైద్య సిబ్బందికి ఇవ్వడమైనది. 100% గర్భవతుల సంఖ్యను నమోదు చేయాలని,వైద్యాధికారిచే పరీక్షలు చేయించాలని,102 అమ్మఒడి అంబులెన్స్ ద్వారా స్కానింగ్ కేంద్రాలకు తీసుకుని వెళ్లి పరీక్షలు చేయించాలని హై రిస్క్ కేసులను గర్భవతులను నమోదు చేసుకుని వారానికి ఒకసారి వివరాలు తెలుసుకుంటూ ఉండడంతో పాటు పౌష్టికాహార ప్రాముఖ్యత జీవనశైలిలో మార్పులు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండే విధంగా అవగాహన కలిగించాలని, ఆశా కార్యకర్తలు ఆసుపత్రికి ప్రసవానికి తీసుకొని వెళ్ళాలని, ఎలాంటి సమస్యలున్న వైద్యాధికారికి,స్త్రీ నిపుణులకు తెలియజేయాలని,అప్పుడే మనము రక్తహీనత, పౌష్టికార లోపము ఇతర వ్యాధులు రాకుండా గర్భవతులను కాపాడుకోవచ్చునని అన్నారు.సాధారణ ప్రసవాలకు ప్రోత్సహించడానికి అవగాహన కార్యక్రమాలతో మాతృ మరణాలను తగ్గించవచ్చును అని డాక్టర్ కృపబ్బాయి ప్రోగ్రాం ఆఫీసర్ మాతా శిశు సంరక్షణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మ డిపిహెచ్ఎన్ , చారి ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ డాక్టర్ అలివేణి,వెంకటేశ్వర్లు సిహెచ్ఓ, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 17న ఆర్ఎస్ఎస్ పథ సంచలన్

**నిర్మల్ అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వందేళ్లవుతున్న తరుణంలో సంఘ నగరశాఖ ఆధ్వర్యంలో 17న జిల్లాకేంద్రంలో పథ సంచలన్ విజయదశమి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు నగర సంఘచాలక్ డా.తుమ్మల ప్రమోద్ చంద్రారెడ్డి తెలిపారు.సాయంత్రం ఎన్టీఆర్ మినీస్టేడియంలో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సారంగపూర్ ఖండ స్వయం సేవకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలని సారంగపూర్ ఖండ శాఖ వారు తెలిపారు.

## మహారాష్ట్రకి అక్రమంగా తరలిస్తున్న సుమారు 25 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**శ్రీరాంపూర్,15అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న ,టాస్క్ ఫోర్స్ సిబ్బంది అనుమానస్పదంగా వెళుతున్న అశోక్ లెలాండ్ వాహనాన్ని ఆపి తనిఖీ చేసి,అక్రమంగా మహారాష్ట్రకి తరలిస్తున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ రైస్‌ను,వాటిని సరఫరా చేసే టిఎస్ 05 యుసి 1578 నంబర్ గల ట్రాలిను స్వాధీన పరుచుకొని నిందితున్ని అదుపులోకి తీసుకోవడం జరిగింది.పిడిఎస్ రైస్ 25 క్వింటాళ్ళు వాటి విలువ సుమారు రూపాయలు 50,000/- ఉంటుందని తెలిపారు.వాహన డ్రైవర్ సిరిగిరి సుధాకర్‌ను,పట్టుబడిన వాహనాన్ని తదుపరి విచారణ నిమిత్తం సీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించడం జరిగింది.



## ఎం సి పి ఐ యు, వ్యవస్థాపక నేత, అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ మాజీ ఎమ్మెల్యే 16వ వర్ధంతి

**బెల్లంపల్లి రూరల్,అక్టోబర్ 15 సూర్య మేజర్ న్యూస్**

ఎం సి పి ఐ యు పార్టీ ఆఫీసులో కరపత్రాల విడుదల. ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై అక్టోబర్ 17 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగు సభలు సదస్సులను జయప్రదం చేయండి. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఫాసిస్టు, మనువాద విధానాలకు, సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా కార్పొరేట్,కష్టపడి దారి ఆధిక విధానాన్ని కొనసాగిస్తున్న దోపిడీ పాలకవర్గాల పాలనలో సమస్త హక్కులు కోల్పోతున్న శ్రామిక వర్గా ఐక్య పోరాటాల బలోపేతానికి మార్క్సిజమే మార్గ దిశగా, తరతరాలుగా అసమానులతో అణిగిమనిగి ఉన్న భారత సమాజాన్ని అంబేద్కర్ ఆలోచన విధానంతో నిర్మూలించే దిశగా రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని, బహుజనులకు రాజ్యాధికారాన్ని కాంక్షిస్తూ అమరజీవి కామ్రేడ్ మధ్య కాయల ఓంకార్ 16వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎం సిపిఐయు రాష్ట్ర వ్యాప్తంగా 2024 అక్టోబర్ 17 నుండి 31 వరకు " ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై జరుపుతున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు ఏం సిపిఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తోంది. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ యు పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి ఎం సి పి ఐ యు, పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఎం సి పి ఐ యు జిల్లా కమిటీ సభ్యులు కొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.